# విశాలాంధ్ర

## శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 12, జులై-2024 4 పేజీలు

# ప్రభుత్వ భూములు హాంఫట్.!

- ప్రభుత్వ భూములను ఆన్ లైన్ చేయించుకుంటున్న బడాబాబులు
-ఆధారాలతో ఫిర్యాదు చేసినా పట్టించుకోని యంత్రాంగం
-కనుమరుగవుతున్న ప్రభుత్వ భూములు
- దళారులకు వంత పాడుతున్న రెవిన్యూ సిబ్బంది
- లక్షలు చేతులు మారుతున్నట్లు ఆరోపణలు
- యధావిధిగా మా దృష్టికి రాలేదంటున్న ఉన్నతాధికారులు

**విశాలాంధ్ర.వలేటివారిపాలెం :** మండలంలో ప్రభుత్వ భూములను యదేచ్ఛగా ఆన్లైన్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన రెవిన్యూ సిబ్బంది దళారులకు వంత పాడుతూ ఆన్లైన్ చేస్తున్నారని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. సాగులో ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించేందుకు నెలల తరబడి కాల యాపన చేసే రెవిన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి దళారులు చెబుతున్న పనులను ఆగ మేఘాల మీద చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పనితీరు మార్చుకోవాలని ఉన్నతాధికారులు ఎన్ని పర్యాయాలు హెచ్చరించినా క్షేత్ర స్థాయి సిబ్బందిలో ఎటువంటి మార్పు లేదని రైతులు వాపోతున్నారు. మండలంలోని నవాబ్ పాలెం రెవిన్యూ పరిధిలో 4, 11, 12, 27, 42, 44, 45, 46, 48, 52, 55, 57, 59, 76, 85, 86, 108, 112, 117, 143, 154, 159, 163, 164, 168, 185, 190, 237, 244, 251, 255, 267, 269, 271, 274, 278, 282, 287 ,288, 291 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయనే ఆరోపణలు ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములు భారీగా ఆన్ లైన్ చేయడంపై గతంలో రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు అనుకుంటున్నారు.. నాయకుల ద్వారా అధికారులపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వ భూములను ఆన్ లైన్ చేపించుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఇలా ప్రభుత్వ భూములకు కూడా బ్యాంకుల్లో రుణాలు కూడా పొందుతున్నారని తెలుస్తుంది . ఎవరైనా ఈ విషయంపై ఫిర్యాదు చేస్తే కొన్ని సర్వే నంబర్లను మాత్రమే వెబ్ లాండ్ నుండి తొలగించడం మరలా వివాదం సద్దుమని గాక తిరిగి ఆన్ లైన్ చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ భూములు ఆన్లైన్ చేయడానికి లక్షలు సమర్పించుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కొందరు ఆధారాలతో అధికారులకు తెలిపినా మా దృష్టికి రాలేదు, పరిశీలిస్తాం అనే సమాధానాలతో దాట వేత ధోరణి అవలంబిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కావున రెవిన్యూ అధికారులు విచారణ జరిపి ప్రభుత్వ భూములు కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### విచారణ చేయిస్తాం!

ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసిన వారిపై విచారణ చేయిస్తాం.. ప్రభుత్వ భూములను ఆన్లైన్ ఎక్కిస్తున్నారని మాకు ఫిర్యాదులు వచ్చాయి. పశువుల మేత భూములు, ప్రభుత్వ భూములు ఎన్ని ఎకరాలు ఆన్ లైన్ చేశారనే దానిపై దస్త్రాలు పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

ఎ. నాగమల్లేశ్వరరావు తహసీల్దారు, వి.వి. పాలెం

# భూగర్భ జలాలు పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక :కలెక్టర్ ఆనంద్

**విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ :** నెల్లూరు, జిల్లాలో భూగర్భ జలాలు పెంచే విధంగా కొత్త పధకాలకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులు ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కేంద్ర భూగర్భ జలమండలి ఆధ్వర్యంలో టైర్ త్రీ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే చెక్ డ్యాములు, వాటర్ షేడ్స్ ఎక్కువ స్థాయిలో భూగర్భ జలాలు నిలవలు ఉండే విధంగా డిజైన్లు తయారు చేయాలని చెప్పారు. జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా శాఖ చేపట్టే పనులు భూగర్భ జలాలు పెరిగే విధంగా సాంకేతిక అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్లానింగ్ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో వ్యవ సాయ అనుబంధ శాఖలకు సంబంధించి రబీ, ఖరీఫ్ సీజన్లలో సాగునీరు వినియోగించుకునే విధంగా ప్రణాళి కలు తయారు చేయాలని ఆయన సూచించారు. కేం ద్రీయ భూగర్భ జల మండలి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు .ముందుగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం జిల్లాలో భూగర్భ జలాల పరిస్థితులను తెలియజేసే ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఈకార్య క్రమంలో కేంద్ర భూగర్భ జలమండలి డిప్యూటీ డైరెక్టర్ జి. కృష్ణమూర్తి, కేంద్ర భూగర్భ జల శాఖ శాస్త్రవేత్త రవికుమార్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసులు, డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్, జిల్లా జిల్లా భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్. శోభన్ బాబు, వ్యవసాయ, ఉద్యానవన, డ్వామా, డి.ఆర్.డి.ఎ, ఏపీ మైక్రో ఇరిగేషన్ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు రైతుబజార్లో సబ్సిడీపై కందిపప్పు, బియ్యం పంపిణీ

## కౌంటర్ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ జి.విద్యాధరి

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :** పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కిలో కందిపప్పు 160 రూపాయలు, సోనామసూరి బియ్యం కిలో 49 రూపాయలు, పచ్చిబియ్యం కిలో 48 రూపాయలకు ఇస్తున్నాం. కందిపప్పుపై 21 రూపాయలు, సోనా మసూరి బియ్యం పై 6 రూపాయలు, పచ్చి బియ్యంపై 5.50 రూపాయలు సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోంది. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారు. మాది ప్రజా ప్రభుత్వం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే మేము పరిపాలన చేస్తున్నాం - ఎమ్మెల్యే నాగేశ్వరరావురైతులే తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవాలన్న ఉద్దేశంతో, అప్పట్లో చంద్రబాబు నాయుడు రైతు బజార్లను ఏర్పాటు చేశారు. ఆయన ముందుచూపు వల్లే ఈరోజు చాలా వర్గాలు సంతోషంగా ఉన్నాయి. వైసిపి ప్రభుత్వంలో కొంతమందికే సంక్షేమ పథకాలు అందాయి. కానీ మా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది. - ఎమ్మెల్యే నాగేశ్వరరావు సబ్సిడీపై నిత్యవసర వస్తువులు ఎవరైనా పొందవచ్చు. ఒక్కొక్కరికి ఒక కిలో కందిపప్పు, 5 కిలోల బియ్యం అందజేయడం జరుగుతోంది. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాను - సబ్ కలెక్టర్ విద్యాధరి అపరిశుభ్రత పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం రైతుబజార్ లో టాయిలెట్లు, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని ఎమ్మెల్యే గమనించారు. వ్యాపారులు, మహిళలు కూడా ఇదే విషయంపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్టేట్ ఆఫీసర్ పద్మనాభం పై ఎమ్మెల్యే నాగేశ్వరరావు సీరియస్ అయ్యారు. లోపల వాతావరణం ఇంత అధ్వాన్నంగా ఉన్నా ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. వెంటనే టాయిలెట్లతో పాటు పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్తో వృద్ధుడి మృతి

## రాత్రిపగలు తేడా లేకుండా అక్రమ విద్యుత్ వినియోగం

**విశాలాంధ్ర-బిట్రగుంట :** బోగోలు మేజర్ పంచాయతీ చెంచు లక్ష్మీపురంలోని పత్తితోటల్లో శుక్రవారం ఉదయం ఆరుగంటల ప్రాంతంలో అదేగ్రామానికి చెందిన పేరంకోటయ్య (65) విద్యుత్ షాక్ తో మృతిచెందాడు. బిట్రగుంట ఎస్ ఐ బోజ్యానాయక్ కథనం మేరకు కోటయ్య అదేగ్రామానికి చెందిన రైతు వెంకరెడ్డి తోటలో కరివేపాకు, బంతిపూలు తెచ్చుకొని మార్కెట్లోవిక్రయించి జీవనం సాగిస్తుంటాడు. అదేక్రమంలో శుక్రవారంఉదయం కరివేపాకు కోసంవెళుతుండగా చెంచులక్ష్మి పురానికి చెందిన బెజ్జంకోటారెడ్డి, మునగాలభాస్కర్ రెడ్డి, పత్తి తోటల నడుమ ఏర్పాటుచేసిన విద్యుత్ కంచెతగిలి కోటయ్య మరణించినట్లు తెలిపాడు. మృతదేహాన్ని పోస్ట్ మార్టంకు తరలించి కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. రాత్రి పగలు తేడాలేకుండా, అక్రమంగా జనసంచారంఉన్నచోట్ల విద్యుత్ కంచెలు ఏర్పాటుచేసే వారిపట్ల సంబంధితఅధికారులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి - బిటిఏ

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూర్ :** నెల్లూరురూరల్ మండలంలోని నారాయణరెడ్డిపేట, నవలాక్గార్డెన్స్,కోడూరుపాడు, కృషి నగర్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లోబిటిఏసభ్యత్వ నమోదుకార్యక్రమంజరిగింది. ఈకార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్రకోశాధికారి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ ,ఏపీజిఎల్ఐ సైట్లను త్వరగా పునరుద్ధరించి, ఉపాధ్యాయులకురావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీటీఏ జిల్లా అధ్యక్షులు మణి సుబ్బుమాట్లాడుతూప్రభుత్వం 117 జీవోను రద్దుచేసి ప్రభుత్వ పాఠశాలలనుపరిరక్షించాలని, పాఠశాలల్లోఉపాధ్యాయుల కొరతనుతీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు.ఈసందర్భంగావారు మండలంలోని పాఠశాలలన్నీ సందర్శించి ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వం స్వీకరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో బహుజన టీచర్స్ అసోసియేషన్ సమర్థవంతంగా పనిచేస్తుందని, ఉపాధ్యాయ హక్కులసాధనకు ముందుఉంటుందని,సంఘాన్నిఉపాధ్యాయులు అందరూ బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ మండల అధ్యక్షులుహనీఫ్బాబుమాట్లాడుతూ నెల్లూరు రూరల్ లో బలోపేతం చేయాలనికొరారు. కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శిసంపత్ కుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ ఫజిలుల్ రహీం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కందుకూరు పట్టణ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ అజ్జుహాల్ హుస్సేన్ కుమారుడు డాక్టర్ ఫజిలుల్ రహీం, మాజీ కౌన్సిలర్ హిదాయత్ అలీ, పట్టణ పెద్ద మసీదు (ప్రెసిడెంట్) ముతహార్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సలాంలి

# ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర – కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని వివిధ ప్రైవేట్ విత్తన,ఎరువులు, పురుగు మందుల షాపుల్లో స్థానిక మండల వ్యవసాయాధికారి వి రాము సమక్షంలో విజిలెన్స్ అధికారి, వి సుధాకర్ రెడ్డి వ్యవసాయ శాఖ స్పెషల్ అధికారి మరియు కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు ఇ.వి.రమణ తనిఖీ చేశారు, తనిఖీలో భాగంగా విత్తనాల రిజిస్టర్లు,,బిల్లులు పరిశీలించారు, ప్రైవేటు షాపుల్లో అన్నీ రిజిస్టర్లు , బిల్ బుక్ , స్టాక్ రిపోర్ట్ పరిశీలించారు మరియు ధరల పట్టికలోని నిల్వ స్టాకు ,ధరలు రైతులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు,అమ్మకపు ఫారం (%ా%) ఓ లేని ఎరువులను రూ 300600/ తాత్కాలికంగా అమ్మకుండా నిలుపుదల చేసారు,లైసెన్సు లేని ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మకూడదని,రైతులకు తప్పనిసరిగా అమ్మకపు రసీదు ఇవ్వాలని, విత్తన మొలక శాతం కట్టి, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని,వ్యవసాయశాఖ చట్టాన్ని అనుసరించి విక్రయ అమ్మకాలు జరగాలని లేనిచో చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును అని తెలియజేసారు, ఈ తనిఖీలో కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పి అనసూయ , నెల్లూరు జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయ లోని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎరువుల విభాగం ఎ.నర్సోజీ రావు,డీలర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు అంకితభావంతో చదవాలి

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : శ్రీ చైతన్య హైస్కూలు, కోటారెడ్డి నగర్, కందుకూరులో గురువారం శ్రీ చైతన్య వారి సెంట్రల్ ఆఫీసు విజయవాడ వారు ప్రతి నెల నిర్వహించు "స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం"లో భాగంగా ఈ నెల"స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం "గ్రీన్ ఇండియా మిషన్" ను మన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మొక్కలు నాటి ప్రారంభించారు. తదుపరి ఎన్ ఏ ఎస్ ఏ ప్రోగ్రాం లో భాగంగా ప్రాజెక్ట్ నందు సెలెక్ట్ అయిన స్టూడెంట్స్ కు మెమొంటోలు అందచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు అందరు కష్టము తో కాకుండ ఇష్టము తో చదివి మీ విద్యా సంస్థ కు, మీ తల్లితండ్రులకు, మీ టీచర్స్ కు మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమములో ఆర్ ఐ అనిల్ కుమార్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు ప్రిన్సిపల్ బి సురేష్, డీన్ జి బ్రహ్మయ్య , ఏవో సురేష్ నాయుడు, సి బ్యాచ్ ఇంచార్జ్ శివయ్య టీచర్స్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగాపనిచేస్తాం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరులోనిగోమతినగర్లో నూతనంగా జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం ప్రారంభం సందర్భంగా జనసేన నాయకులుకృష్ణారెడ్డి,మల్లిఖర్జున యాదవ్, శ్రీరామ్,కాకు మురళి రెడ్డి, గునుకుల కిషోర్, గుడి హరి రెడ్డి మాట్లాడుతూ వేముల పాటి అజయ్ కుమార్ సూచనలతోకార్యాలయాన్ని ప్రారంభించామని, ఇది ఏ ఒక్కరికో చెందిన కార్యాలయం కాదని,జనసేన శ్రేణులందరికి చెందినదిఈపార్టీకార్యాలయమనిఅందరంకలిసికట్టుగాపార్టీని బలో పేతం చేద్దాం అని.ప్రజల కష్టాల్లు, సమస్యల్లో వారికి అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, ఏటూరి రవి,గుడి హరి కుమార్ రెడ్డి, నలిశెట్టి శ్రీధర్, తోట క్రిష్ణయ్య వెంకట సుబ్బయ్య, సాయి, కార్యాలయ సమన్వయకర్త జమీర్ భాషా, శ్రీపతిరాము,గుర్రంకిషోర్,రాజేష్, శరత్, ప్రసాద్,పవన్, వీరమహిళలు నాగరత్నం, నందిని,హసీనా,కస్తూరి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామస్వామి ఆలయ భూములను వేలం ఎండోమెంట్ అధికారులు ఏకపక్షం

విశాలాంధ్ర-కొండాపురం: మండల కేంద్రమైన కొండాపురం లోని స్థానిక శ్రీ కోదండ రామస్వామి ఆలయ భూములను గురువారం ఎండోమెంట్ అధికారులు వేలం నిర్వహించారు ఈ వేలం మండల లో ఏ ఒక్కరు తెలియకుండా, ప్రచారం లేకుండా కరపత్రాలు పంపిణీ చేయకుండా వేలం నిర్వహించడం స్థానికులు కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇది ఎలా ఉంటే గతంలో తాను ఆలయ భూములను కౌలు తీసుకొని సాగుచేసి పంటలు పండి కున్నాం అని తిరిగి మళ్లీ అదే భూములను వేలం దక్కించుకునే వాళ్ళమని వాపోతున్నారు ఇది ఎలా కనీసం దేవస్థాన కమిటీ సభ్యులు కూడా తెలియకపోవడం గమనార్హం.

## దివ్యాంగునికిబ్యాటరీ ట్రై సైకిల్ బహుకరణ

విశాలాంధ్ర – ముత్తుకూరు : సమదృష్టి, క్షమత, వికాసం, అనుసంధానం మండలి ద్వారా దివ్యాంగుల వికాసము సంక్షేమము సాధికారిత కోసం తమ సంస్థ పనిచేస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం సురేష్ బాబు, నెల్లూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం రంగయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని బండ్ల పాలెం గ్రామంలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి కందికట్టు రాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో దివ్యాంగులు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ కార్యకర్త దేశం అత్యవసర పరిస్థితి విధింపులో కారాగారవాసం అనుభవించిన బీనేటివీరరాఘవయ్య కుబ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీ చేశారు.కావలి కి చెందిన దివ్యాంగురాలు నాగమణి తనకు కేటాయించిన బ్యాటరీ ట్రై సైకిల్ సేవాభావంతో మానవతావిలువలకు లోబడి అందించడంఅభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. అంగవైకల్యం దేశ సేవకు ఆటంకం లేదని నిరూపించుకున్న వ్యక్తి వీరరాఘవయ్య అని వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్టు రాజేశ్వరి తెలిపారు. సక్షంసంస్థ తనను సకాలంలో ఆదుకోవడంలో సహకరించడం పట్ల వీరరాఘవయ్య కుటుంబం అభినందనలు తెలియజేశారు. తనను ఆప్యాయంగా చూచిన ఆర్ఎస్ఎస్ నేతలను కార్యకర్తలను కొనియాడారు. ఈ పంపిణీ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గంటా విజయశ్రీ ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు బొందల మల్లికార్జున, వి శ్రీనివాస సావర్కర్, ఐశ్వర్య సాయి తదితరులు పాల్గొన్నారు

## లోకేష్ బాబును కలిసిన కమ్మ ప్రభాకర్ నాయుడు

విశాలాంధ్ర -అనంత సాగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబును అనంత సాగరం మండలం టీడీపీ యువ నాయ కుడు, నెల్లూరు పార్ల మెంట్ తెలుగు యువ త కార్యనిర్వాహక కార్య దర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు ఉండవల్లి లోని ఆయన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలుపుతూ ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా స్థానిక మండలంలోని పలు విషయాలు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.రేవూరు గ్రామంలో జరిగిన టీడీపీ ఫ్లెక్సీలు చించివేత వివాదంపట్ల లోకేష్ బాబు ఆరా తీశారు. అలాగే ప్రభాకర్ నాయుడు మండలంలో పార్టీకొరకు చేపట్టిన పలుకార్యక్రమాలను లోకేష్ బాబు కు సవివరంగా తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందుతాయని, రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని ప్రభాకర్ నాయుడు తెలిపారు.

# పాలనలో ఇంటూరి మార్క్

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణ పరిపాలనలో ఇంటూరి మార్క్ పరివ్యాప్తం కానున్నది. పట్టణంలోని ప్రధాన రోడ్లలో రోడ్డు కిరువైపులా అడ్డదిడ్డంగా ఉన్న, వివిధ వ్యాపారస్తుల తోపుడుబండ్లను ఈరోజు పట్టణ ఎస్సై ఆనంద్ భాస్కర్ నేతృత్వంలోని పోలీస్ బృందం రోడ్లకు దూరంగా బండ్లు పెట్టుకొని వ్యాపారాలు చేయాలని సూచించింది. రోడ్ల మార్జిన్ను ఆనుకొని బండ్లు పెట్టడం వల్ల వాహన చోదకులకు, పాదాచార్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వీటివల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని దృష్టిలో పెట్టుకొని తోపుడుబండ్ల వ్యాపారస్తులు రోడ్డుకు ఇరువైపులా మార్జిన్ లకు దూరంగా తమ బండ్లను పెట్టి వ్యాపారాలు చేసుకోవాలని పట్టణ ఎస్సై ఆనంద్ భాస్కర్ సూచించారు. దీంతో పలువురు వాహన చోదకులు పాదాచారులు కందుకూరులో ఇంటూరి మార్కు పాలన మొదలైందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.. పట్టణంలో నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్ జఠిల సమస్య నివారించే దిశగా ఇంటూరి ఆలోచనలు చేస్తున్నారని వారు అంటున్నారు.

# బాల్యవివాహాలు వద్దు చిన్న కుటుంబం చింతలేని కుటుంబం

విశాలాంధ్ర-సీతారాంపురం : వరల్డ్ పాపు లేషన్ డే ను పురస్క రించుకొని సీతారామపురం ప్రాథ మిక ఆరోగ్యకేంద్రము నుండి ర్యాలీ నిర్వహించడము జరిగినది. ర్యాలీ నందు బాల్యవివాహాలు వద్దు – సరిఅయిన వయస్సులో వివాహాలు ముద్దు అని, చిన్నకుటుంబము – చింతలేని కుటుంబము అని, కాన్పుల మధ్య ఏడం, తల్లీబిడ్డల ఆరోగ్యము, మరియు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పాటించండి అని చెప్పడము జరిగినది. మరియు మానవహారము ఏర్పాటు చేశారు ఇరుగు పొరుగు వారికీ %శ్రీ%అవగాహనా కల్పిస్తానని ప్రతిజ్ఞ చేయడము జరిగినది. ఈ కార్యక్రమములో %జూష్ఞ% మెడికల్ ఆఫీసర్ %ఇతీ. ా%. స్వప్న, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

# నిబంధనలు వ్యతిరేకం అధికారుల నిర్లక్ష్యం.?

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** ఇంటర్ బోర్డుఅనుమతులు లేకుండా నెల్లూరు నగరంలో ఓవెల్ జూనియర్ కళాశాల మాగుంట లేఔట్ లో ఏర్పాటు చేశారు అక్కడే అడ్మిషన్ లు క్లాసులు నిర్వహిస్తున్నారు.శ్రీచైతన్య జూనియర్ కళాశాలలు తడికల బజార్ ఆర్ఎస్ఆర్ స్కూల్ ఎదురుగా, కొండాయపాలెంరోడ్డు ఇస్కాన్ సిటీ టెంపుల్ వద్దఏర్పాటుచేశారు. అడ్మిషన్లు, క్లాసులు నిర్వహిస్తున్నారు నారాయణ జూనియర్కాలేజీలు 08049 ఆచారి వీధి నుండి జిల్లా కోర్టు ఎదురుగా మార్చిన కళాశాలకు ధనలక్ష్మీపురం జూనియర్ కళాశాల, అసలు అనుమతులు లేకుండానే పిడతా పోలూరు జూనియర్ కళాశాల,08327 రెండు భవనాలలో కళాశాలలను అనుమతులు లేకుండా గత రెండు సంవత్సరాలుగా కళాశాలను నిర్వహిస్తున్నారు. భక్తవత్సల నగర్ రైల్వే గేటు దాటిన వెంటనే ఈ కళాశాల ఏర్పాటు చేసిన ప్రాంతంలో ఇప్పటికే పలుమార్లు పలు యాజమాన్యాలు గత ఐదు సంవత్సరాలలో మొదటఎస్ జిఎంచైతన్య కళాశాల,ఎస్జి ఎం కృష్ణమూర్తి కళాశాల వర్ధన్ రెడ్డి జూనియర్ కళాశాలు ఏర్పాటు చేశారు ఇప్పుడు మరొక ఎస్‌జిఎం క్వాంటమ్ యాజమాన్యం అనుమతులులేకుండాజూనియర్ కళాశాలలను నిర్వహిస్తున్నారు.సీఎం హైస్కూల్ వద్ద ఉన్న శ్రీవెంకటేశ్వర డిగ్రీ పీజీకళాశాలలో శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాల ఏర్పాటుకు అనుమతులు లేకుండా ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధం ఏర్పాటు చేసి ఉన్నారు.ప్రతి కళాశాల బోర్డు నిబంధనల మేర ఐదు సంవత్సరాల లిజ్ అగ్రిమెంట్ కళాశాలలను ఏర్పాటు చేస్తామని కళాశాల ను కొనసాగిస్తామని ఆఫీడివిట్ బోర్డువారికి ఇవ్వాలి.బోర్డు నిబంధనలు ప్రకారం కళాశాల అడ్మిషన్లు క్లాసులు ప్రారంభం కాక మునుపే అనగా నూతన విద్యా సంవత్సరం కళాశాల ప్రారంభానికి ముందు విద్యా సంవత్సరంకళాశాలఏర్పాటుకు అనుమతులు కోరవలసి ఉండగా ఇందుకు విరుద్ధంగా కళాశాల అడ్మిషన్లు క్లాసులు ప్రారంభం చేసిఅనుమతులు కోసందరఖాస్తు చేసుకున్నారని బోర్డునిబంధనలకు విరుద్ధమని తెలిపారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కళాశాలల విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేవారు.అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన కళాశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బోర్డు నిబంధనలు వ్యతిరేకంగా అనుమతులు లేని కళాశాలపై తీసుకుని చర్యలను పత్రికా ముఖంగా ప్రకటించాలని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, కోరుతుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శిఖరం నరహరి ఓ ప్రకటనలో తెలిపారు

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**విశాలాంధ్ర -కందుకూరు రూరల్ :** 1973-74 పదవతరగతి కందుకూరు జడ్పీ హైస్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులు యధావిధిగా ప్రతి సంవత్సరం 10వ తరగతి ప్రథమం వచ్చినవారికి రూ.10000 ద్వితీయులుగా వచ్చిన బాల బాలికలకు 5000ల చొప్పున ప్రోత్సహక బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. 50 సంవత్సరాల గోల్డెన్ జూబిలీ సంబరాల సందర్బంగా ఆ బహుమతులను ఇచ్చినారు.గోల్డెన్ జూబిలీ సంబరాలు ఓవి రోడ్డులోని రవి గార్డెన్స్‌లో నిర్వహించారు. 10వ తరగతి లోని ఉపాధ్యాయులను గుర్తుకు తెచ్చు కొనినారు. ఆనాటి చిన్ననాటి సంగతులు గుర్తు చేసుకొని ఆహ్లాదకర వాతావరణం లో సంబరాలు జరుపుకున్నారు. 50 సంవత్సరాల గుర్తుగా జ్ఞాపికలు ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మంచిరాజు. మురళీ, ముచ్చెలి. ఉమా, సంధాని బాషా,దోనవల్లి రమేష్,పామూరి, శ్రీను, రామమూర్తి, శశిధర్, ఉప్పుటూరి. వరప్రసాద్, పువ్వాడి. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్దులకు స్టాప్ డయేరియాపై అవగాహన

**విశాలాంధ్ర-రాపూరు:**మండలంలోని వెపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు, వైద్య సిబ్బంది అందరూ కూడా బొజ్జినపల్లి పంచాయతీ పరిదిలో లో వున్న ఉన్న పశు సంవర్ధక పాలిటెక్నిక్ కాలేజీ సందర్శించి విద్యార్దులందరికి అతిసార వ్యాధికి తీసుకోవలసిన జాగ్రత్తలు, అతిసార వ్యాధి లక్షణాలు గురించిఅవగాహన కల్పించడం జరిగింది ఓఆర్ఎస్ వినియోగం గురించి, జింక్ టాబ్లెట్లు తీసుకోవడం గురించి, వైట్ విన్ ఎ తీసుకోవడం గురించి,శుభ్రత,పరిశుభ్రత వాటి వల్ల వచ్చే జబ్బులు, మల మూత్ర విసర్జన జరిగినప్పుడు తీసు కోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆహార విషయంలో విద్యార్దులకు,ఆడపిల్లలకి మినిస్ట్రీ వల్ హైజిన్ గురించి కూడా వివరించామని వైద్యాధికారి వివి సూర్య ధర్మేంద్ర తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇందిరమ్మ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపా ల్ శ్రీహరి, సిబ్బంది శివ నారాయణ, వెంకటేష్, గురవయ్య,ఏఎన్ఎం విజయలక్ష్మి సిహెచ్ఓ సరితా కుమారి ఆశ లక్ష్మమ్మ, ఆదిలక్ష్మి 104 సిబ్బంది పాల్గొన్నారు.

## మనుబోలు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినికి త్రిబుల్ ఐటీలో సీటు

**విశాలాంధ్ర -మనుబోలు:** స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతి చదివిన చింతలపూడి నిహారిక అనే విద్యార్థిని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే .డేవిడ్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.ఈ విద్యార్థిని గోవిందరాజపురం గ్రామానికి చెందిన చింతలపూడి సతీష్ కుమార్, రజనీ, పుత్రిక త్రిబుల్ ఐటీ లో సీటు సాధించేందుకు దోహదపడిన ప ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు వారు ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.

# తిరుమలకు మహా పాదయాత్ర..మనుబోలు టీడీపీ నేతలు అపూర్వ స్వాగతం

**విశాలాంధ్ర-మనుబోలు :** ఉమ్మడి గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు 60. మంది తిరుమల పాదయాత్రకు బయలుదేరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పచ్చిపాల రామిరెడ్డి ,రాయపాటి కిరణ్,కలికి రమేష్ రెడ్డి కలికి సుధీర్, దామోదర్ రెడ్డి పుట్టా మస్తాన్.సుమంత్.మారం రెడ్డి రమణారెడ్డి వీరికి బుధవారం సాయంత్రం స్వాగతం పలికారు. తిరిగి గురువారం ఉదయం కోదండరాంపురం పద్మావతి లాడ్జి నుండి తిరుమలకు సాగనంపారు. వేమూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కూటమి విజయం సాధించి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం. వేమూరు నుండి అభ్యర్థిశ్రీ నక్కా ఆనందబాబు అఖండ విజయం సాధించడంతో నియోజకవర్గం లోని కొల్లూరు కు చెందిన..టిడిపి నేత కె మధుసూదన్ ప్రసాద్ నేతృత్వంలో తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి కిమొక్కుబడి పెట్టుకున్నారు.ఈ ప్రయత్నంలో 60 మంది వేమూరు నుండి పాదయాత్రకు జూలై 1 నుండి బయలుదేరారు. ఇందులో భాగంగా పాదయాత్రకువెలుతూ మనుబోలులో రాత్రి బస చేశారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి వీరికి దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేసారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ

కూటమి అధికారంలోకి రావడం ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పదవి నలంకరించడం.. రాబోయే ఐదు సంవత్సరాలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తారని ఆకాంక్షించారు. పాదయాత్ర బృందాన్ని దగ్గరుండి తిరుమలకు సాగనంపారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరుమలకు పాదయాత్ర చేస్తున్న బృందాలు జాతీయ రహదారిపై ప్రతిరోజు కనిపిస్తున్నాయి.

## అకలి వలస గ్రామ పంచాయతీని సందర్శించిన కలువాయి ఎంపిడిఓ

**విశాలాంధ్ర-రాపూరు:**రాపూరు మండలంలోని అకిలి వలస గ్రామ పంచాయతీలో ఓడిఎఫ్ ప్లస్,గ్రామ పంచాయతీనిసందర్శించినకలువాయి ఎంపీడీవో ప్రభాకర్ రాపూరు మండలంలోని అకిలవల గ్రామంలోని అంగనవాడి సెంటర్లు పాఠశాలలు డ్రైనేజ్, గృహాలలో వినియోగి స్తున్నటువంటి వ్యక్తిగత మరుగుదొడ్లు, గ్రామంలో బహిరంగ మల మూత్ర విసర్జన నిరోధించడం ఏ విధంగా జరుగు తుంది. గ్రామం మొత్తం విజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్లూ ఎస్ఎఈ,ఈఓపిఆర్, ఆర్డీ,ఎంఆర్‌సి కలువాయి, ఎంఆర్ సిరాపూరు, గ్రామపంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బారాషాహిద్ దర్గా ఫెస్టివల్ కమిటీ చైర్మన్గా షేక్ ఖాదర్ బాషా

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** నెల్లూరు బారాషాహీద్ దర్గా ఫెస్టివల్ కమిటీ చైర్మన్గా షేక్ ఖాదర్ భాషను ఎంపిక చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆశీస్సులతో ఆయనకు ఈ పదవి దక్కింది. రాజకీయాల్లో సుమారు 35 సంవత్సరాలుగా ఖాదర్ బాషా క్రియాశీలకంగా ఉన్నారు. ఆయన కష్టాన్ని గుర్తించి ఫెస్టివల్ కమిటీ చైర్మన్ గా ఆయనకు అవకాశాన్ని కల్పించారు. నెల్లూరు సిటీ , రూరల్ నుంచి మొత్తం70 మంది కమిటీ సభ్యులను నియమించారునియమించారు ఖాదర్ బాషా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 20వ డివిజన్ నుంచి క్రియాశీలకంగా పని చేసారు. తనని ఎంపిక చేసిన కోటంరెడ్డి సోదరులకు ఆయన ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేసారు.

## ప్రపంచ జనాభా దినోత్సవంపై ర్యాలీ

**విశాలాంధ్ర-ఉదయగిరి :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా స్థానిక పట్టణంలోని సి హెచ్ సి నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ ఎం.శివ కల్పన ఎన్.వినీత ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ జనాభా నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ సంవత్సరం నినాదంగా "కుటుంబ ప్రణాళిక అనేది అభివృద్ధి చెందిన భారత దేశానికి కొత్త గుర్తింపు గర్వ కారణం" చిన్న కుటుంబం-చింతలేని కుటుంబం,కాన్పు మధ్య ఎడం- తల్లి బిడ్డల ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం- దేశ సౌభాగ్యం, చిన్న కుటుంబం -చింతలేని కుటుంబం అనే నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ,శివ కుమారి ఆరోగ్య విద్యాధికారి కలసపాటి. వెంకటసుబ్బయ్య ఆరోగ్య సహాయకులు హస్తానయ్య, శ్రీనివాసులు, రబ్బాని,బాలుడు ఏ.ఎన్.ఎంలు నూర్జహాన్,సుప్రజ, పద్మావతి,జయమ్మ ఎమ్.యల్.హెచ్.పి ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి గుంటల్లో గంబూసియా చేప పిల్లలు

**విశాలాంధ్ర-రాపూరు:** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు దోమల లార్వా నిర్మూలన చర్యలలో భాగంగా గురువారం మద్దుల మడుగులోని నీటి గుంటలలో దోమల లార్వా తినివేసే గంబూసియా చేప పిల్లలను వదలి పెట్టినట్లు డాక్టర్ సూర్య ధర్మేంధ్ర తెలియజేసారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లింగమూర్తి, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఎఎన్ఎం సన్యాసమ్మ, ఆశ చిన్నమ్మ పాల్గొన్నారు.

## అధిక పిల్లలతో అనార్థాలు

**విశాలాంధ్ర-రాపూరు:**ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం రాపూరు మండలంలోని వెపినాపి ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ పమీలా రాజకుమారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రమీలా రాజకుమారి మాట్లాడుతూ అధిక జనాభా వల్ల కలిగే అనర్థాలు, కు టుంబ నియంత్రణ పద్ధతులు, చిన్నకుటుంబం ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ లింగమూర్తి, ఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రొట్టెల పండగ ఏర్పాట్లను పరిశీలించిన గిరిధర్ రెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** నెల్లూరు బారాషహీద్ దర్గాలో ఈనెల 17 నుంచి జరిగే రొట్టెల పండగ ఏర్పాట్లను టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరొట్టెల పండుగకు వచ్చే లక్షలాది మంది భక్తులకుఎటువంటి అసౌ కర్యం ఏర్పడకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లుతెలిపారు.భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, హెల్త్ క్యాంపులు,భారీ వర్షంవస్తేవసతిసౌకర్యాలు తదితరఅంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలుసూచనలు జారీచేశారు. ఈకార్యక్రమంలోబారాషాహీద్ దర్గా ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ఖాదర్ బాషా,సయ్యద్ సమీ,సాబీర్ ఖాన్, షఃద్దీన్,అబూబకర్,రసూల్, మునీర్,అస్లాం, పటాన్జాఫరాన్,రహమత్,మస్తాన్,తదితరులు పాల్గొన్నారు.

## భలే మంచి చౌక బేరం? బోగోలు చెరువులో ట్రక్కు రూ.500 మాత్రమే!





**విశాలాంధ్ర-బిట్రగుంట:** సార్వత్రిక ఎన్నికలకుముందు, ఎన్నికైన తరువాత కూడా ప్రజలకు పాదదర్శక పాలన అందించాలని, గంజాయి, మైనింగ్ మాఫియాని అరికట్టాలని, ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగించాలని పదేపదే కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తమపార్టీ శ్రేణులకు పిలుపు నిస్తున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాలలోని కొందరు చోట నాయకులు అక్రమంగా గ్రావెల్ తరలించడం, భూఆక్రమణలు చేస్తూ, రౌడీలతోబెదిరిం చడంవంటి చర్యలకు పాల్పడుతున్నారు. అదే క్రమంలో రెండురోజుల క్రితం తాళ్లూరు చైతన్యనగర్ తిప్పల నుండి గ్రావెల్ తరలించగా శుక్రవారం చెంచులక్ష్మీ పురానికి చెందిన ఒకవ్యక్తి ఏకంగా బోగోలు చెరువులోనే దుకాణంతెరిచి ట్రక్కు 500 రూపాయలకు విక్రయి స్తున్నాడు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం నాయకులు చిలకపాటి వెంకటేశ్వర్లు, బోగిరిప్రభాకర్ అతనినిమందలించి తోలకాలు ఆపివేసినట్లుగా సమాచారం. గ్రామాలలో అత్యుత్సాహం ప్రదర్శించే వారివిషయంలో నిన్నటిదాకా ఆపార్టీలోఉండి ఇప్పుడు ఈపార్టీలోనికి వచ్చి దందాలు కొనసాగించాలనుకునే వారిపట్ల గౌరవశాసనసభ్యులు జర జాగ్రత్తగా ఉండవలసినఅవసరం ఎంతైనా ఉంది.

## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించాం :మాజీ మంత్రి కాకాణి

**విశాలాంధ్ర:- మనుబోలు:** గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించామని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆయన మనుబోలు పద్మావతి కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం చార్జీలు తగ్గించాలని అదేవిధంగా కరెంటు బిల్లులు పెంచకూడదని సవాల్ విసిరారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని ఎవరైతే నిషా తో ప్రవర్తిస్తున్నారో వారిని గుర్తు పెట్టుకుని బుద్ధి చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు. కొన్ని గ్రామాల్లో టిడిపి అరాచకాలు మితిమీరిపోతున్నాయని కక్ష సాధించు రాజకీయాలు చేయడం తమ పార్టీ నేతలకు చేతకాదన్నారు. అభివృద్ధిపై దృష్టిసారిం చామని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హితువ పలికారు. తమ హయాం లోనే ఇసుక తక్కువ ధరకు అందించామని తెలిపారు. ఎన్నికల్లో పార్టీ ఓటమికి ఎవరూ కుంగికోవద్దని కార్యకర్తలకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శిలాఫలకాలను పగలగొట్టిన వారేనే తిరిగి నిర్మించేలా చేస్తామని ఎలాంటి భయాందోళన వద్దని పేర్కొన్నారు. అన్ని రోజులు ఒకేలా ఉండవని టిడిపి గుర్తుపెట్టుకోవాలని అన్నారు. అధికారం చేపట్టిన నెల రోజుల్లోనే టిడిపి ఎన్నో అరాచకాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పిటిసి చిట్టమూరు అనితమ్మ, ఎంపీపీ వజ్రమ్మ అజయ్ కుమార్ రెడ్డి, మన్నెమాల సాయి మోహన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, గుండాల ఆదినారాయణ, మధుసూదన్ రెడ్డి,ముంగర రవీంద్ర రెడ్డి, చాన్ బాషా, చెందులూరు శ్రీనివాసులు, గుమ్మడి వెంకటసుబ్బయ్య యాదవ్ ,మహేంద్ర వర్మ, తులసీరామ్ యాదవ్, దువ్వూరు సుధాకర్ రెడ్డి, నవకోటి, చల్ల అంకయ్య, ఎస్ కె. నాగూరు, కసుమూరు పెంచలయ్య, మరుపూరు మోహన్ నాయుడు, శశి కుమార్ రెడ్డి, సిహెచ్ ఏడుకొండలు, వైయస్సార్ జిల్లా సేవాదల సెక్రటరీ గుంజి రమేష్, తదితరులు ఉన్నారు.

## రాజన్న జలధార బోర్డు తొలగింపుపై హైకోర్టును ఆశ్రయిస్తా : మాజీ సర్పంచ్ కిరణ్ రెడ్డి

**విశాలాంధ్ర -మనుబోలు :** మనుబోలు మండలం అక్కంపేట గ్రామం లోని రాజన్న జలధర వాటర్ ప్లాంట్ ను రాత్రి రాత్రికే తొలగించడం దారుణమని అక్కంపేట మాజీ సర్పంచ్ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. మండల పరిధిలోని అక్కంపేట గ్రామంలో రాజన్న జలాధార బోర్డును బుధవారం ఆ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు తొలగించి ఎన్టీఆర్ జలధార బోర్డును ఏర్పాటు చేయడంతో వివాదం మొదలైంది. ఈ విషయం తెలుసుకున్న కిరణ్ రెడ్డి గ్రామానికి వచ్చి ఎన్టీఆర్ జలాధార బోర్డు తీసివేసి మళ్ళీ రాజన్న జలాధార బోర్డు ఏర్పాటు చేసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వై.సి.పి ప్రభుత్వ అరాచకాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, నేడు మళ్ళీ టిడిపి అదే పాలన సాగిస్తోందంటూ దుయ్యబట్టారు. 2017 సంవత్సరంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో పంచాయతీ స్థలం, నీరు.విద్యుత్ వినియోగంతో నా స్వంత నిధులతో భవనం, మిషనరీ ఏర్పాటు చేసి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి మీద ఉన్న ప్రేమతో రాజన్న జలాధారగా అప్పటినుండి ఉచితంగా మినరల్ వాటర్ అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా అప్పటి నుండి వాచ్మెన్, మరమ్మతులు కూడా తానే భరిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయం పంచాయతీ ఆమోదం తీసుకుని ఉన్నామన్నారు. అయితే నేడు టిడిపి అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో రాజశేఖర్ రెడ్డి పేరు మర్చిపోవాలి, కనుమరుగు కావాలంటూ, గ్రామంలో అభిమానులు గ్రామాల్లో ఉండకూడదన్న ఉద్దేశ్యంతో మినరల్ వాటర్ ప్లాంట్కు రాజన్న జలాధార బోర్డును టిడిపి వాళ్ళు తొలగించి ఎన్.టి.ఆర్ జలాధారగా బోర్డు ఏర్పాటు చేయడం తగదన్నారు.ఇదే విధముగా ముద్దుమూడి గ్రామములో కూడా ఇదే విదంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ వేసి కోర్టుకు విన్నవించనట్లు తెలిపారు.

**మూసివేసిన వాటర్ ప్లాంట్:**

గ్రామంలో వాటర్ ప్లాంట్ వద్ద ఉన్న జగనన్న జలాధార బోర్డును తొలగించి ఎన్.టి.ఆర్ జలాధార అని బోర్డు ఏర్పాటు చేయడం, మళ్ళీ దానిని తొలగించి గతంలో ఉన్న రాజన్న జలాధార బోర్డు ఏర్పాటు చేయడంతో గ్రామములో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకోవడంతో స్థానిక ఎస్.ఐ అజయ కుమార్ సంఘటన స్థలంకు చేరుకున్నారు. ఈ సమయంలో ఆ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు రామ్మోహన్ రెడ్డి, ఎస్.కె అమిర్ భాషా, బిజెపి నాయకులు కూడా వచ్చారు. ఈ సమ యంలో బోర్డ్ తొలగింపులపై ఇరువర్గాలు వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. ప్లాంట్ మూయ వద్దని బోర్డు మాత్రమే తీయాలని గ్రామంలో ప్రజలకు తాగు నీటికి ఇబ్బంది కలగకుండా ఉండాలని రామ్మోహన్ రెడ్డి అని అన్నారు. దీంతో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తగా ఎస్.ఐ అజయ్ కుమార్ వాటర్ ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసి ప్లాంటుకు తాళం మూసివేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్థానిక ఎంపిడిఓ శుక్రవారం వచ్చి రికార్డులు పరిశీలించి మినరల్ వాటర్ అందిస్తామన్నారు.

**పాఠశాలలో రాజకీయ నాయకులు ఫోటోలు ఏర్పాటు**

పాఠశాలలు లాంటి సరస్వతి ఆలయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చిత్ర పటాలను అక్కంపేట పాఠశాల్లో ఏర్పాటు చేసి రాష్ట్రాల్లో ఎక్కడ లేని విధంగా స్థానిక టిడిపి నాయకులు కొత్త విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. పాఠశాలలో చిత్ర పటాల ఏర్పాటు విషయమును రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళితే ఏర్పాటు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీహరి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి తొలి అడుగులు :ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### రూ.54.99 లక్షల విలువైన అభివృద్ధి పనులకు భూమి పూజ

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :** మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు షురూ అయ్యాయి. గురువారం ఉదయం కందుకూరు పట్టణంలోని గాయత్రీ నగర్, విజయనగర్ కాలనీ, జనార్ధన కాలనీలలో ?. 54.99 లక్షల విలువైన సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు లాంచనంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆ మూడు ప్రాంతాల్లో ఉండే ప్రజలు నాగేశ్వర రావుకు ఘన స్వాగతం పలికి, పూలమాలలు దుశ్యాలువాలతో ఘనంగా సత్కరించి, ఇంటూరి పై పూల వర్షం కురిపించారు. దీర్ఘకాలికమైనటువంటి పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు స్థానిక ప్రజలు అభినందన పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం ఆయన గాయత్రి టెక్నో స్కూల్ను సందర్శించి, స్కూలు బాధ్యులు సిహెచ్. రామకృష్ణారావుతో కొద్దిసేపు వివిధ అంశాలపై ముచ్చటించారు. తదుపరి జనార్ధన కాలనీలో ఉన్న ఎంపీయుపి ఉర్దూ పాఠశాలను ఆయన పరిశీలించారు. అక్కడ ఉపాధ్యాయులతో విద్యా విషయక, బోధనాపరమైన అంశాలపై చర్చించారు. ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ఇంటూరికి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తో మాట్లాడుతూ, తమ పాఠశాలలోని విద్యార్థులకు క్రీడా మైదానము లేదని, పాఠశాలకు ఎదురుగా ఉన్న జనార్ధన స్వామి వారి మాన్యమును తాత్కాలిక క్రీడామైదానముగా తమ పాఠశాలకు కేటాయించాలని వారు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, వడ్లమూడి సురేష్, ఉప్పుటూరి శ్రీనివాసరావు గడ్డం కోటేశ్వరరావు యర్రా ముసలయ్య షేక్ నాగూరు బల్లిపల్లి మల్లికార్జున పువ్వాడి వెంకాయమ్మ షేక్ కాలేశా రోడ్డు కాంట్రాక్టర్ వాకా రాజారెడ్డి కూనం నరేంద్ర పులి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కమిషనర్ వికాస్ మర్మత్‌కు ఘనంగా వీడ్కోలు

**విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ గా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్ కు కార్యాలయం సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు గురువారం జరిగిన ఆత్మీయ అభినందన వీడ్కోలు కార్యక్రమంలో కమిషనర్ గా వికాస్ మర్మత్ ను నగర పాలకసంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల ఉన్నతాధికారులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విశిష్ట సేవా అవార్డులను అందుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. దాదాపు గడచిన 15 నెలల కాలంలో కమిషనర్ గా ఆయన చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు, సంస్కరణలు అభినందనీయం అని పలువురు ప్రశంసించారు. భవిష్యత్తులో తిరిగి నెల్లూరు జిల్లా కలెక్టర్ గా వికాస్ మర్మత్ బాధ్యతలు స్వీకరించాలని ఆకాంక్షించారు. మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మున్సిపల్ కార్పోరేషన్, నెల్లూరు వారి ఆధ్వర్యంలో కమిషనర్ ను ఘనంగా సత్కరించి వినాయక ప్రతిమను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ మలోల, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, అదనపు కమిషనర్ శర్మద, డెప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సిటీ ప్లానర్ దేవీ కుమారి, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మేనేజర్ ఇనాయతుల్లా ఉద్యోగ సంఘాల నాయకులు శీనయ్య, చక్రపాణి, కృష్ణ కిషోర్, చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.